# 4

# "మంచి దుఃఖము!"

## (2:11-22)

మత్తయి అనే నా చిన్న కుమారుడు బాలుడైయున్నప్పుడు, ఆర్కన్‌సాస్ రాష్ట్రం ఏర్పాటు చేసిన ప్రదర్శనశాలకు వెళ్లాం. ప్రతి ఒక్కరు హాజరు కాగోరిన రోజునే మేము కూడ వెళ్లినట్టున్నాం. గనుక నడువలేనంత ఎక్కువగా జనులు ఫెయిర్ గ్రౌండ్స్‌లో కూటమయ్యారు. మత్తయిని మా దగ్గరే పెట్టుకొని నడుస్తామనుకున్నాం ఎందుకంటె ఆ చిన్నవాడు ఆ గుంపులో తప్పిపోతాడేమోనని భయపడ్డాం. అయితే తన పసికన్నులు, కుతూహలమైన తన మనస్సు, మూకపట్టిన వాటిచేత ఆకర్షితమై లాగబడ్డాడు. మేము నడుచుకొంటూ పోతూ ఉండగా, తాను ఒక ఆర్కేడ్ దగ్గర నిలుచున్నాడు.

తాను మాతో లేడన్న విషయం మేము గుర్తించిన తరువాత, మేము తొందరపడ్డాం. జనంలోగుండా చూచుకొంటూ, తన పేరును గట్టిగా పిలుచుకొంటూ, నల్ల వెంట్రుకల పిల్లవాడ్ని మీరెక్కడైనా చూచారా అంటూ ప్రతివారిని అడుగుకొంటూ వెనుకకు తిరిగి నడువసాగాం. తాను తన తల్లిదండ్రుల యొద్దనుండి తప్పిపోయిన సంగతి తాను ఎరిగి, ఆ సమయంలో తానెంతగా ఫీలౌతూ ఉంటాడోయని తలంచినప్పుడు కన్నీళ్లు నిలుపుకొనడమే కష్టంగా ఉండింది.

కొద్ది నిమిషాల తరువాత, ఆ గుంపులోనుండి నా భార్య చెల్లి రావడం చూచాం. ఆమెతో కూడ మత్తయి ఉన్నాడు. తాను తప్పిపోయానన్న సంగతి కూడ ఎరుగని స్థితిలో ఉన్నాడు! అతడు యింకా ఆ ఆర్కేడ్ దగ్గర ఉన్నప్పుడే తన ఆంటి తన్ను చూచింది. ఎలక్ట్రికల్ గేమ్ యంత్రాలను కండ్లు విప్పారజేసి ఆశ్చర్యంగా తాను చూస్తున్నాడట. చివరిగా, మేము అక్కడలేని సంగతిని తాను గమనించి, "మా అమ్మా నానలను చూచారా?" అని అతడడిగాడట. ఆమె వాని చేయిపట్టుకొని, మాకొరకు వెదుకనారంభించింది. మేమే తప్పిపోయిన వారమయ్యాం!

నేటి మన లోకంలో ఎంతమంది విషయంలో యిది సత్యమైయుంటుందో: వారు తప్పిపోయిన సంగతి వారే ఎరుగరు! కలుషితమైన సాగరంలో వారు దేవునినుండి తొలిగిపోయారు. వారి వాతావరణంతో వారు ఎంతగా అలవాటు పడిపోయారంటే, అది వారి గృహమైయున్నట్టి అనుభూతిని పెంచుకున్నారు. ఏ అపాయాన్ని వారు చూడరు. నశించిపోయిన గ్రహింపే వారికి లేకపోయింది.

లోకం తన్నుకొని పడిపోయిన తరువాతనే నశించిపోయామన్న గ్రహింపు వారికి రావచ్చు. మనమే నశించిపోయామన్న సంగతి గ్రహించేదానికంటె, మనకు ప్రాముఖ్యమైన ఏదో యొకటి పోగొట్టుకున్నామన్న భావన మనకు గ్రహింపునివ్వవచ్చు. ఆత్మ సంబంధమైన

భావంలో, నశించిపోవడమంటే, దేవునినుండి దూరమవ్వడం. ప్రజలు దేవునినుండి బహు దీర్ఘంగా దూరమైనప్పుడు, వారు తమ సొంత దేవతలను తయారు చేసికొని, వాటితోనే క్షేమంగా ఉన్నట్టు భావిస్తారు. దేవునినుండి తొలిగి నశించిపోయామన్న గ్రహింపు వారికి ఉండదు, ఎందుకంటే దేవుడెవరో వారికి తెలియదు. తాము సృష్టించుకున్న, తాము ఎరిగిన తమ దేవతలయొద్దనుండి నశించిపోలేదన్న సంగతి వారికి తెలుసు. గాని, తమ్మును సృజించిన దేవుని యొద్దనుండి వారు తొలిగి తప్పిపోయారు, ఆయన వారి తప్పిపోయిన స్థితిలో సయితం వారిని కాపాడుతున్నాడు లేక పోషించుతున్నాడు.

యూదా దేవునియొద్దనుండి తొలిగి నశించి పోవడం మాత్రమే గాక, వారి లోకం సయితం కూలిపోయిన సంగతి యిర్మీయా ఎరుగును. అదే తానున్న లోకం కూడ తాను చూచిన దానినిబట్టి, ఏమి జరుగనైయున్నదని తానెరిగాడో అది అతని సిద్ధపరచలేదు. యెరూషలేము నాశనము తక్కిన యూదావారికి ఎలాగో అలాగే అతనికిని చేదు కన్నీటిని తెచ్చింది. అయినా, యిర్మీయా కన్నీరు వ్యర్థము కాలేదు. కన్నీటితో కొన్నిసార్లు సత్యాన్ని స్పష్టంగా చూడగలమని గ్రహించడానికి అతడు సహాయపడతాడు. మొదటిగా అతని కన్నీళ్ల ద్వారా ఈ సత్యాలను చూచి, తరువాత ప్రజల కన్నీటి ద్వారా వాటిని చూస్తాం.

## యిర్మీయా యొక్క అనుతాపము

> నా జనుల కుమారికి కలిగిన నాశనము చూడగా నా కన్నులు కన్నీటిచేత క్షీణించుచున్నవి నా యంతరంగము క్షోభిల్లుచున్నది నా కాలేజము నేలమీద ఒలుకుచున్నది. శిశువులును చంటిబిడ్డలును పట్టణపు వీధులలో మూర్ఛిల్లెదరు. గాయమొందినవారై పట్టణపు వీధులలో మూర్ఛిల్లుచు తల్లుల రొమ్మునానుకొని – "అన్నము ద్రాక్షారసము ఏదియని" తమ తల్లుల నడుగుచు ప్రాణము విడిచెదరు. యెరూషలేము కుమారీ, ఎట్టిమాటలచేత నిన్ను హెచ్చరించుదును? దేనితో నిన్ను సాటిచేయుదును? సీయోను కుమారీ, కన్యకా, నిన్ను ఓదార్చుటకు దేనితో నిన్ను పోల్చుదును? నీకు కలిగిన నాశనము సముద్రమంత గొప్పది నిన్ను స్వస్థపరచగలవాడెవడు? నీ ప్రవక్తలు నిరర్థకమైన వ్యర్థదర్శనములు చూచియున్నారు. నీవు చెరలోనికి పోకుండ తప్పించుటకై వారు నీ దోషములను నీకు వెల్లడిచేయలేదు. వారు వ్యర్థమైన ఉపదేశములు పొందినవారైరి. త్రోవతప్పించు దర్శనములు చూచినవారైరి. త్రోవను వెళ్లువారందరు నిన్ను చూచి చప్పట్లు కొట్టెదరు. వారు యెరూషలేము కుమారిని చూచి "– పరిపూర్ణ సౌందర్యముగల పట్టణమనియు సర్వ భూనివాసులకు ఆనందకరమైన నగరియనియు జనులు ఈ పట్టణమును గూర్చియేనా చెప్పిరి?" అని యనుకొనుచు గేలిచేసి తల ఊచెదరు. నీ శత్రువులందరు నిన్ను చూచి నోరు తెరచెదరు వారు ఎగతాళిచేసి పండ్లు కొరుకుచు "– దాని మ్రింగివేసియున్నాము ఇదేగదా మనము కనిపెట్టిన దినము అది తటస్థించెను, దాని మనము చూచియున్నాము" అని యనుకొనెదరు. యెహోవా తాను యోచించిన కార్యము ముగించియున్నాడు. పూర్వదినములలో తాను విధించినది ఆయన నెరవేర్చియున్నాడు. శేషములేకుండ నిన్ను పాడుచేసియున్నాడు. నిన్ను బట్టి శత్రువులు సంతోషించునట్లు చేసియున్నాడు, నీ పగవారి శృంగమును హెచ్చించి యున్నాడు (2:11–17).

బలవంతులైన పురుషులు ఏద్వరని లోకపు విలువల విధానం మనకు తెలుపుతుంది.

ఏడ్వడం తరచుగా బలహీనతకు సూచనగా చూడబడుతుంది. "ఏడ్చే పిల్లలను" చూచి గేలిచేయడం లోకమంతటిలో బాలురు పాఠశాల వాతావరణంలో నేర్చుకుంటారు. యిర్మీయా ఆలాటి పాఠశాలకు వెళ్లినట్టులేదు అతనికి సున్నితమైన హృదయముంది. అతడు దయగలవాడు, అనుతాపంగలవాడు. తన సొంత నష్టం కొరకు కాక, తన ప్రజలపట్ల గల అనుతాపమును బట్టి కన్నీరు కార్చేవాడు. అతడు ఎంతగా విలపించాడంటే, తన కండ్లు యింకా నీటిని పుట్టించలేనంతగా ఏడ్చాడు. తన హృదయం ఎంతగా బాధననుభవించిందంటే, తన అంతరంగమే నేలను పడిపోయేలా కన్పించింది. అతడు ఏడ్వడానికి ఎంతో ఉంది.

ఆకలి బాధచేత చంటిబిడ్డలు పట్టణపు వీధులలో మూర్ఛిల్లుతున్నారు. తింటానికో త్రాగడానికో పసికూన తన తల్లినడుగగా, ఆమె తనకు ఏమీ యివ్వలేని స్థితిలో ఉన్న తల్లి వ్యధను నీవు ఊహించగలవా? చంటిబిడ్డలు తమ తల్లుల ఒడిలోనే ఆకలి బాధతో చచ్చిపోయారు (2:11, 12).

సముద్రం ఎంత పెద్దదో వారి నాశనం అంత విస్తారమైనది. వారిని ఎవరే స్వస్థపరచలేకపోయారు వారి విధ్వంసాన్ని వర్ణించడానికి యిర్మీయాకు మాటలు దొరుకలేదు. ఏ పోలికను అతడు చూడలేకపోయాడు, అలాటిదాన్ని అతడు ఎక్కడా చూడలేదు (2:13).

వారి ప్రవక్తలు అబద్ధాలు పలికారు. మోసయుక్తమైన దర్శనములు అబద్ధాల క్రింద వారు సత్యాన్ని దాచారు (యిర్మీయా 14:13-15 చూడు). ప్రజల పాపాలను (పాపపు స్థితిని) వారి ప్రవక్తలు చూపలేకపోయారు, వారికి వ్యర్థమైన ఉపదేశాలనిచ్చారు (2:14).

"పరిపూర్ణ సౌందర్యముగల పట్టణమనియు ... జనులు ఈ పట్టణమును గూర్చియేనా చెప్పిరి?" అని త్రోవను వెళ్లు పరదేశులు దానికి సంభవించిన గతిని చూచి చప్పట్లు కొట్టారు. అపహాసకులు ఎదురు చూచిన లేక కనిపెట్టిన దినం రానే వచ్చింది. యెరూషలేము కూలిపోయింది (2:15, 16)!

దేవుడు తన ఉద్దేశాన్ని నెరవేర్చుకున్నాడు, ఆయన దానిని కనికరం లేకుండ జరిగించాడు. అవిధేయులపట్ల ఆయన తెలియజేసిన సందేశాన్ని నెరవేర్చాడు (2:17). మోషే దినములనుండి ధర్మశాస్త్ర గ్రంథము యిలా తెలియజేసింది.

> మీరు నా మాట వినక నా ఆజ్ఞలన్నిటిని అనుసరింపక నా కట్టడలను నిరాకరించిన యెడలను, నా ఆజ్ఞలన్నిటిని అనుసరింపక నా నిబంధనను మీరునట్లు మీరు నా తీర్పుల విషయమై అసహ్యించుకొనినయెడలను, నేను మీకు చేయునదేమనగా, మీ కన్నులను క్షీణింపచేయునట్టియు ప్రాణమును ఆయాసపరచునట్టియు తాపజ్వరమును క్షయ రోగమును మీమీదికి రప్పించెదను. మీరు విత్తిన విత్తనములు మీకు వ్యర్థములగును, మీ శత్రువులు వాటి పంటను తినెదరు; నేను మీకు పగవాడనవుదును; మీ శత్రువులయెదుట మీరు చంపబడెదరు; మీ విరోధులు మిమ్మును ఏలెదరు; మిమ్మును ఎవరును తరుమక పోయినను మీరు పారిపోయెదరు (లేవీ. 26:14-17).

> యెహోవా నీ శత్రువులయెదుట నిన్ను ఓడించును. ఒక్క మార్గమున వారి యెదుటికి బయలుదేరి నీవు యేడు మార్గముల వారి యెదుటనుండి పారిపోయి, భూరాజ్యముల లన్నిటిలోనికి యిటు అటు చెదరగొట్టబడుదువు. నీ కళేబరము సకలమైన ఆకాశ

పక్షులకును భూజంతువులకును ఆహారమగును; వాటిని బెదరించువాడెవడును ఉండడు (ద్వితీయో. 28:25, 26).

నీకు సర్వసమృద్ధి కలిగియుండియు నీవు సంతోషముతోను హృదయానందముతోను నీ దేవుడైన యెహోవాకు నీవు దాసుడవు కాలేదు. గనుక ఆకలి దప్పులతోను వస్త్ర హీనతతోను అన్ని లోపములతోను యెహోవా నీమీదికి రప్పించు నీ శత్రువులకు దాసుడవగుదువు. వారు నిన్ను నశింపజేయువరకు నీ మెడమీద ఇనుపకాడి యుంచుదురు (ద్వితీయో. 28:47, 48).

యూదా దేశీయులు యెహోవాను సేవించలేదు గనుక, వారు తమ శత్రువులను సేవించుదురు.

## యిర్మీయా యొక్క హితవు

అవిధేయులు శిక్షింపబడిరి గనుక యిప్పుడు దేవుడు తన ప్రజల కన్నీటిని బట్టి దయగా ఉండవచ్చునని యిర్మీయా తలంచాడు. ఏడ్చి ప్రార్థించుడని ప్రవక్త ప్రజలకు తెలిపాడు:

… సీయోను కుమారి ప్రాకారమా, నదీప్రవాహమువలె దివారాత్రము కన్నీరు పారనిమ్ము విరామము కలుగనియ్యకుము నీ కంటిపాపను విశ్రమింపనియ్యకుము. నీవు లేచి రేయి మొదటి జామున మొఱ్ఱపెట్టుము, నీళ్లు కుమ్మరించునట్లు ప్రభువు సన్నిధిని నీ హృదయమును కుమ్మరించుము. నీ పసిపిల్లల ప్రాణముకొరకు నీ చేతులను ఆయన తట్టు ఎత్తుము ప్రతి వీధిమొగను ఆకలిగొని వారు మూర్ఛిల్లుచున్నారు (2:18, 19).

వారికి సంభవించిన దానినిబట్టి విలాపము తగినదై యుండడం మాత్రమే గాక, వారికి నాశనమును కొని తెచ్చిన పాపభూయిష్టతను బట్టి కూడ అది తగినదైయుంటుంది. (ప్రతి గడియ ఆరంభమందు) రాత్రులందు ప్రతి మూడు గంటలకు మేల్కొని, నీళ్లు పోయబడునట్లుగా తమ హృదయాలు దేవుడైన యెహోవా సముఖములో (లేక సన్నిధిలో) కుమ్మరించాలని యిర్మీయా వారికి తెలియజేశాడు, "ప్రభువు సన్నిధిని" అని అనడంలో (19వ.) ధైర్యముతో దేవుని సముఖానికి వచ్చుటను గూర్చి అది తెలుపుతుంది, అది వారికి అలవాటు లేనిది కాదు. దేవుని సన్నిధానాన్ని వెదకి, విరిగి నలిగిన ఆత్మతో ఆయన సముఖానికి చేరుమని కూడ ఆ ప్రయోగం తెలియజేస్తుంది, దావీదు అదే అవసరతను వ్యక్తపరచాడు:

యెహోవా, నేను కంఠధ్వని యెత్తి నిన్ను ప్రార్థించునప్పుడు నా మనవి ఆలకింపుము కరుణతో నాకుత్తరమిమ్ము. నా సన్నిధి వెదకుడని నీవు సెలవియ్యగా – యెహోవా, నీ సన్నిధి నేను వెదకెదనని నా హృదయము నీతో అనెను. నీ ముఖము నాకు దాచకుము కోపముచేత నీ సేవకుని తోలివేయకుము. నా సహాయుడవు నీవే రక్షణ కర్తవగు నా దేవా, నన్ను దిగనాడకుము నన్ను విడువకుము (కీర్తన. 27:7–9).

వీధులలో మూర్ఛిల్లు తమ పిల్లల నిమిత్తము యూదా అంతా తమ చేతులను

దేవునివైపు చాపవలెనని యిర్మీయా హితవు పలికాడు. నిస్సహాయులు, నిష్కళంకులునగు పిల్లల అవసరతలకంటె ఎక్కువైన సహాయము మరేదీ ఉండదు. దేవునివైపు మరలుటకు ప్రజలను ప్రోత్సహించేది ఏదైనా ఉన్నట్టయితే, తాము చేసిన కీడు విషయమై మారుమనస్సు పొందవలసింది, అది తమ పిల్లల క్షేమంకొరకే, వారి పిల్లల ద్వారా దేవుడు కొన్నిసార్లు తల్లిదండ్రుల హృదయాలను తాకుతాడు.

## యిర్మీయా ప్రార్థన

తరువాత, దేవుడు చేసిన దానిని గమనించుటకు పిలుపునిస్తూ, యిర్మీయా ప్రార్థించాడు, తాను ఏమి జరిగించాడో దేవునికి పూర్తిగా తెలుసుననుకో. ఆయన కార్యములలోని న్యాయాన్ని యిర్మీయా ప్రశ్నించడం లేదు. దేవుని తీర్పు నీతిగలదని యిర్మీయా యింతకు ముందే గుర్తించాడు (1:18). దేవుని ఉగ్రతవలన యూదా మీదికి వచ్చిన పలు విధములైన బాధలను తన ప్రార్థనలో యిర్మీయా వర్ణించాడు:

> నీవు ఎవనియెడల ఈ ప్రకారము చేసితివో యెహోవా, దృష్టించి చూడుము. తమ గర్భఫలమును తాము ఎత్తికొని ఆడించిన పసిపిల్లలను స్త్రీలు భక్షించుట తగునా? యాజకుడును ప్రవక్తయు ప్రభువుయొక్క పరిశుద్ధాలయమునందు హతులగుట తగునా? యౌవనుడును వృద్ధుడును వీధులలో నేలను పడియున్నారు. నా కన్యకలును నా యౌవనులును ఖడ్గముచేత కూలియున్నారు. నీ ఉగ్రతదినమున నీవు వారిని హతము చేసితివి దయ తలచక వారినందరిని వధించితివి. ఉత్సవదినమున జనులు వచ్చునట్లుగా నలుదిశలనుండి నీవు నామీదికి భయోత్పాతములను రప్పించితివి. యెహోవా ఉగ్రత దినమున ఎవడును తప్పించుకొనలేక పోయెను, శేషమేమియు నిలువకపోయెను. నేను చేతులలో ఆడించి సాకినవారిని శత్రువులు హరించివేసియున్నారు (2:20-22).

దేవుని జ్ఞాపకానికి విన్నవించుకొంటూ, జరిగిన దానిని మరోసారి చూడమని యిర్మీయా ఆయనను అడుగుతున్నాడు. దేవుని కనుదృష్టి వారివైపు మరలించబడడానికి జనులు ఎలా ప్రార్థించాలో కూడ యిర్మీయా యిక్కడ ఉపదేశించియుండవచ్చు. తన మాట ఆలకించుడని దేవుడు అనేక సంవత్సరాలు వారిని హెచ్చరించాడు కాని ఆయన హెచ్చరికలను వారు లక్ష్యపెట్టలేదు. ఇప్పుడు ఆయన వారి దృష్టిని పొందాడు, తిరిగి వారు ఆయన దృష్టిని పొందవచ్చు.

తాము విపత్తులో చావకుండునట్లు తమ సొంత పిల్లలనే తినడానికి శోధింపబడుతున్న తల్లుల వైపుకు ఆయన దృష్టిని లాగగలిగినట్టయితే, దేవుడు తన కోపాన్ని తగ్గించుకొని ఆయన తీర్పులను వెనుకకు తీసికొనవచ్చు. చాలకాలం క్రిందట, తమ సొంత కుమారులను కుమార్తెలను తినే తీక్షణమైన కరవు తిరుగుబాటుకు ప్రతిఫలంగా వస్తుందని దేవుడు తన ప్రజలను హెచ్చరించాడు (లేవీ. 26:29). సిరియా సైన్యం సమరయను ముట్టడి వేసినప్పుడు యిది సంభవించింది (2 రాజులు 6:24-29 చూడు) అలాటి హీనదశ ఊహాతీతము!

దేవాలయము యొక్క పరిశుద్ధ స్థలములో యాజకులును, ప్రవక్తలును హతులయ్యా

రన్న సంగతి ఆయన గుర్తించితే, దేవుడు తన చేతిని ఆపుతాడేమోనని యిర్మీయా తలంచాడు. పరిశుద్ధ స్థలము క్షేమకరమైన ఆశ్చర్యముగా భావించబడింది. తన సముఖంలో దేవుని ప్రజలు కూడుకునే స్థలంలోనే రక్తం చిందింపబడడమనే మహా గొప్ప చెడుగు జరిగింది.

చివరిగా, యౌవనులును వృద్ధులును ఆ పట్టణపు వీధులలో చచ్చిపడియున్న సంగతివైపు దేవుని దృష్టిని తేవాలని యిర్మీయా ప్రయత్నించాడు. అప్పుడు ఒకవేళ ఆయన వారిని దండించడం మాని కనికరము చూపుతాడేమో.

## సందేశమేమి?

దుఃఖము ఎల్లప్పుడు చెడ్డదేనా? దుఃఖమునుండి మేలు రాగలదా? ఆ సమయంలో నీకు ఏ మంచీ కన్పించకపోయినా, నీ జీవితంలో వెనుకకు తిరిగి చూచి అది మంచిదైనట్టు నీవెప్పుడైనా కనుగొన్నావా? దుఃఖము మలుపు తిరుగు పాయింటైయుండవచ్చు. అది జీవితాన్ని మార్చే సంఘటనయై ఉంటుంది. మన జీవితాల్లో, యిప్పటికిని, నిత్యత్వ మునకు సంబంధించి అది పాజిటీవ్ వ్యత్యాసాన్ని చేస్తుంది.

(1) *దుఃఖము మనలను మోకాళ్లమీదికి తెచ్చినప్పుడే అది మంచిగా పరిణమించ నారంభిస్తుంది.* మనం గతంలో ఎన్నడూ ప్రార్థించనంతగా ప్రార్థించునట్లు దుఃఖము మనకు నేర్పిస్తుంది. నరుడు ఎరిగిన మహా శక్తియొక్క మూలాన్ని అది కోరేలా చేస్తుంది. ప్రార్థనలో మనం వేదనపడనంతవరకు ప్రార్థనయొక్క లోతైన పరిధిని (విశాలతను) మనం నేర్చుకోలేదు. మన దినచర్యలో సాధారణంగా చేసే, “శిశు ప్రార్థనల”ను దుఃఖించు ప్రార్థన దాటించి కొనిపోతుంది. దేవునితో కేవలం మాట్లాడడమో, లేక ఈ జీవితపు అనేక ఆశీర్వాదములను బట్టి ఆయనకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించడమో కాకుండ, బాధ ప్రార్థనలో మోకాళ్లమీద జరిగేలా మనలను చేస్తుంది, దేవునితో (సంభాషణలో) ఉత్తర ప్రత్యుత్తరాలలో పాల్గొనేలా చేస్తుంది. ఈ అంతస్థులోని ప్రార్థన, మనం పూర్తిగా అయోగ్యులమనే దానితో వర్ణింప శక్యముకాని కృతజ్ఞతను మిళితం చేస్తుంది. ఆలకించి సహాయం చేసే ఆయన శక్తిని బట్టి దేవుని యెదుట అత్యంత భక్తితో మనం నిలిచి యుంటాం. ఆలాటి ప్రార్థన మారుమనస్సుతో తన హృదయాన్ని కుమ్మరించినట్టే అయ్యుంటుంది. అంతరంగాన్ని దాని మడ్డినుండి శుద్ధీకరించేది ప్రార్థనా దుఃఖమై యుంటుంది!

హత్యకు గాని, చెరపబడడానికి గాని బలియైనవారి కుటుంబాలు, మీడియా (పత్రికల వారి) ద్వారా ఇంటర్వ్యూ చేయబడినప్పుడు, నేరస్థుని మీద మాకు ఏలాటి శత్రుత్వము లేదు, తనకొరకు మేము పరితాపం పొందుతున్నామని తరచుగా చెప్పడం వినినప్పుడు నేను ఆశ్చర్యపోతూ ఉంటాను. ఇలాటి దయారసము ఆత్మ శుద్ధీకరింపబడిన వేదన తరువాతనే కలుగుతుంది.

(2) *మన తప్పిదములనుండి పాఠాలు నేర్చుకొనునట్టు దుఃఖము సహాయపడు నప్పుడు, జీవితంలోని మహా గొప్ప పాఠాలకు మనం తెరువబడినవారమైయుంటాం.* Safed the Sage అనే తన పుస్తకంలో, ప్రతి దినము ట్రెయిన్ వెంటబడుతూ, ఎన్నడూ

దాని పట్టుకోలేని కుక్క కథను William E. Barton చెప్పాడు. గుంటలో పడిపోయి పొర్లిగింతలు కొడుతూ, ఆ కుక్క తాను ట్రయిన్ను తరుముతున్నది అంతమౌతుంది. ప్రతిసారి, కుక్క లేచి యిదిలించుకొంటుంది, ట్రయిన్ వెంటపడక ముందే కొంచెం సేపు ఆగి, తరువాత యింటికి వస్తుంది. కొందరు వ్యక్తుల అలవాట్లును ఆ కుక్క సూచిస్తుంది. వారు తమ తప్పిదములను మానక వెంటాడుతూ కూడ, వారు బాధలనుండి ఏమీ నేర్చుకోరు.[1] "దీనినుండి నేనేమి నేర్చుకున్నాను?" అని పైకి చూచి అడిగేలా దుఃఖము మనకు ఉపదేశించినట్టయితే, అదే జీవితపు గోతిలో మాటిమాటికి పడుతూ, అది ఎందుకో మనమెన్నడు తెలిసికోము.

(3) *చివరిగా, మన జీవితాలను పరీక్షించుకొని దేవునితో ఐక్యముగా ఉండవలసిన అవసరతను గుర్తించేలా చేసినట్టయితే దుఃఖము "మంచిదే."* నశించిపోవుట అంటే దేవునినుండి వేరగుట, రక్షించబడడమంటే దేవునితో సమాధాన పడియుండుట. భూమిమీద దేవుని చర్య యొక్క ఉద్దేశం తనతో జనులను సమాధానపరచుకొనడమే. తన స్వభావాన్ని మనం పొంది, ఆయనతో నడిచి, నిత్యము తనతో మనం జీవించాలని ఆయన కోరుతున్నాడు. ఈ నిర్ణయాన్ని ఆయన లోకం పుట్టకముందే తీసికొన్నాడు (ఎఫెసీ. 1:4). ఆయన కోర్కెను పౌలు ఎఫెసీ. 1:10, 11లో యిలా వ్యక్తపరచాడు: "ఈ సంకల్పమును బట్టి ఆయన పరలోకములో ఉన్నవేగాని భూమిమీద ఉన్నవే గాని, సమస్తమును క్రీస్తునందు ఏకముగా సమకూర్చవలెనని తనలో తాను నిర్ణయించుకొనెను … ఆయన తన చిత్తానుసారముగా చేసిన నిర్ణయముచొప్పున సమస్తకార్యములను జరిగించుచున్నాడు."

మన అపరాధములవలన మనం దేవునినుండి వేరుచేయబడ్డాం (యెషయా 59:1, 2). ప్రతివానిని దయగాను, గౌరవంగాను చూస్తూ లోకమందు మనం మంచివారమని అనిపించుకోవచ్చు, కాని శుద్ధీకరింపబడుటకు ఆయనయందు నమ్మికయుంచడంలో అలక్ష్యం జరిగినట్టయితే, దేవునినుండి మనం దూరం చేయుబడినవారంగానే ఉంటాం. "ఎవడును నశింపవలెనని [ఆయననుండి శాశ్వతంగా వేరగుట] యిచ్ఛయింపక అందరు మారుమనస్సు పొందవలెనని కోరుచున్నాడు" (2 పేతురు 3:9). అపో. 4:12 రక్షణ మరి ఏ యితర నామంలో లేదని జ్ఞాపకం చేస్తుంది: "ఈ నామముననే మనము రక్షణ పొందవలెను గాని, ఆకాశము క్రింద మనుష్యులలో ఇయ్యబడిన మరి ఏ నామమున రక్షణపొందలేము [దేవునితో సమాధానపరచబడలేము]."

దేవుడు తన కుటుంబములోనికి తీసికొని, తన బిడ్డగా నిన్ను చేసికొని, తన బిడ్డకున్న హక్కులను నీకియ్యగోరుచున్నాడు. మనలో ప్రతి ఒక్కరిని పాపపు రొచ్చులోనుండి పైకి తీసి, మనలను శుద్ధీకరించి, తన కుమారులనుగాను కుమార్తెలనుగాను స్వీకరించడానికి ఆయన సిద్ధంగా ఉన్నాడు. "యేసుక్రీస్తునందలి విశ్వాసమువలన" మనము ఈ దత్తపుత్రత్వాన్ని పొంది, కుమారునికి ఉండే సంపూర్ణ హక్కులను పొందుతాం (గలతీ. 3:26). చారిత్రిక యేసును అంగీకరించడమనే మానసిక కార్యంకంటె ఈ విశ్వాసము ఎంతో ఎక్కువైనది. లేఖనానుసారమైన విశ్వాసం కలిగియుండడమంటే, ఆయన పరిశుద్ధతను తిలకించుతూ, మనం ఎంత రోతగా ఉన్నామో, ఎంతటి సహాయపు

అవసరతలో ఉన్నామో చూడగలగడం. మన శుద్ధీకరణకు ఆయన ఒక్కడే మూలమై ఉన్నట్టు నమ్ముటకు యిష్టపడడమై ఉంది. మన పాప రుణాన్ని చెల్లించడానికి ఆయన ఒక్కడే పాత్రుడని, ఆయన లేకుండ మనం శుద్ధీకరింపబడడానికి శక్తిలేనివారమని అంగీకరించాలని దాని అర్థం. ఆయన మరణ, సమాధి, పునరుత్థానాలలో పాలివార మగునట్లు, యేసునందు విశ్వాసముంచిన విధానంలో ఆయన చిత్తమునకు లోబడుటకు ముంచడం పొందాలి (రోమా 6:3-7).

"క్రీస్తులోనికి బాప్తిస్మముపొందిన మీరందరు క్రీస్తును ధరించుకొనియున్నారు" (గలతీ. 3:27). ఆయనను ధరించుకొనడానికి దేవుడు చిత్రించిన విధానమిది, ఆయనలోనికి మనము మనలోనికి ఆయన ప్రవేశించే మార్గమిది. ఈ విధానములో మన మాయనతో ఏకమౌదుము (రోమా 6:5). "నాయనా! తండ్రీ!" అని మొర్రపెట్టు తన కుమారుని ఆత్మను దేవుడు మనలోనికి పంపే సమయమిది. "కాబట్టి నీవిక దాసుడవు కావు కుమారుడవే. కుమారుడవైతే దేవుని ద్వారా వారసుడవు" (గలతీ. 4:6, 7).

---

సూచన

[1]William E. Barton, *Safed the Sage* (Atlanta: John Knox Books, 1965), 9.

### ఉపదేశకుడు, దుఃఖము

నేను సంతోషముతో ఒక మైలు నడిచాను;
మార్గమంతటిలో అది వాగుతునే ఉంది;
తాను నాతో చెప్పిన దానంతటికి
కాని ఏ ఎక్కువైన జ్ఞానినిగా నన్ను చేయలేదు.
దుఃఖంవెంట నేను ఒక మైలు నడిచాను,
అది నాతో ఒక్కమాటైనా ఎన్నడూ చెప్పలేదు;
అయితే, దాని యొద్దనుండి నేను నేర్చుకొనిన సంగతులు, ఓ,
దుఃఖము నాతో నడిచినప్పుడు.

Robert Hamilton